క్లుప్తంగా

శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

బేతంచెర్ల: పట్టణ ప్రజల ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్న శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా శుక్రవారం స్వామి,అమ్మవార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ మద్ది లేటి, ఆలయ మాజీ చైర్మన్లు ఈవీ సుజాతశర్మ, గుండా జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో వేద పండితులు నరేష్ శర్మ వేద మంత్రాలు చదువుతుండగా ఈవీ మారుతి కృష్ణ, భార్గవి దంపతులు, బుగ్గన శ్రీధర్‌రెడ్డి దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కల్యాణం జరిపించారు. తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

ప్యాపిలి: మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. కంబగిరి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రారంభమైన రాష్ట్రస్థాయి బండలాగుటు పోటీల్లో 20 జతల వృషభాలు పాల్గొన్నాయి. పోటీలను తిలకించేందుకు తరలివచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో ఆ ప్రాంతం కిటకిటలాడింది. యువత ఈలలు, కేకలతో పోటీలు హోరెత్తాయి.

బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సత్కారం



రేగటి రాజశేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

డోన్: డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మూడవసారి ఎన్నికై న కమలాపురం రేగటి రాజశేఖర్‌రెడ్డిని శుక్రవారం మంత్రి బుగ్గన స్వగృహంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. డోన్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు కోనా మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోస్టుప్రసాద్ తదితరులు రేగటికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

తల్లి,కొడుకుల అదృశ్యం

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన తల్లి, కొడుకులు అదృశ్యం అయ్యారని పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏఎస్‌ఐ లింగమయ్య వివరాల మేరకు సంజీవనగర్ కాలనీకి చెందిన కురువ మల్లికార్జున భార్య మహాలక్ష్మి దంపతులకు సాయికార్తీక్(10), ధను (4) సంతానం. గత నెల 7న మహాలక్ష్మి తన ఇద్దరు కొడుకులు సాయి కార్తీక్, ధనులతో కలిసి బయటకు వెళ్లి ఇంటికి రాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకి తెలియక పోవడంతో అత్త సుంకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామ పంచాయితీలో శనివారం సాయంత్రం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరై మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తారని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అవుకు టన్నెల్‌ను పరిశీలించిన అడిషనల్ డీజీపీ



పనుల వివరాలు తెలుసుకుంటున్న మాదిరెడ్డి

అవుకు: మండల పరిధిలోని టన్నెల్ నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర అడిషనల్ డీజీపీ మాదిరెడ్డి ప్రతాప్ పరిశీలించారు. ముందుగా పర్యాటక కేంద్రంగా పేరుపొందుతున్న అవుకు రిజర్వాయర్ వద్ద ఉన్న బోటింగ్ పరిసరాలను, వసతులను పరిశీలించారు. అనంతరం అవుకు టన్నెల్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన ట్విన్ టన్నెల్స్‌లో ఫాల్ట్‌జోన్ పనులు ఎంతవరకు జరిగాయి, ఎప్పుడులోపు పూర్తి కావచ్చు అనే విషయాలపై ఆరా తీశారు. అలాగే నూతనంగా నిర్మాణం జరుగుతున్న మూడవ టన్నెల్‌లోకి వెళ్లి ఎలాంటి జాగ్రత్తలు తీసుకొని పనులు చేస్తున్నారానే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అవుకు, కొలిమిగుండ్ల ఎస్‌ఐలు జగదీశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సిబ్బంది నందునాయక్, నరేష్‌కుమార్ రెడ్డి, మద్దిలేటి పాల్గొన్నారు.

పాలన చూడండి... ఆదరించండి

- అట్టహాసంగా ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం
- ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- కుటుంబాలకు సంక్షేమ పథకాలు వివరించి



లబ్ధిదారుడికి మా నమ్మకం నువ్వే జగన్ క్యాలెండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

బనగానపల్లెరూరల్: అర్హతే ప్రామాణికంగా కుల, మతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన చూడాలని, మరోమారు ఆదరించాలని నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ పరిశీలకులు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రజలకు విన్నవించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని శుక్రవారం నియోజకవర్గ కేంద్రం బనగానపల్లె పట్టణంలో వారు అట్టహాసంగా ప్రారంభించారు. తొమ్మిదవ వార్డులోని ముత్తుమియ్యా కాలనీలో గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి రామసుబ్బారెడ్డి, కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల పాపిరెడ్డి పర్యటించారు. ఆయా కుటుంబాల సభ్యులు, యజమానులను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వివరించారు. అర్హత ఉండి కూడా ఏవైనా సంక్షేమ పథకాలు అందలేదా అని ఆరా తీశారు. గత ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ వ్యత్యాసాన్ని విశదీకరించారు. ఐదు ప్రశ్నలతో వివరాలు సేకరించి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేశారు. ఆయా కుటుంబాల ఇష్టం మేరకు యాజమాన్యాల సెల్ నంబరుతో 82960 82960 నంబరుకు మిస్ట్ కాల్ చేయించారు. కటుంబ యాజమాని అనుమతితో జగనన్నే మా నమ్మకం స్టిక్కర్‌ను వారి ఇంటికి గృహ సారథులు అతికించారు. అనంతరం సంక్షేమ పథకాల క్యాలెండర్లను అందజేశారు. అదేవిధంగా ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని, నాలుగేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరిందన్నారు. మీ కుటుంబానికి కూడా ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరిందా.. లేదా అనే విషయాన్ని గుర్తించి మరోమారు ఆదరించాలని కోరారు. చాలా కుటుంబాలు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని విన్నవించగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సానుకూలంగా స్పందించారు. పట్టణ ప్రజల నివాసాలు ఎంత ఇబ్బందిగా ఉన్నాయో తనకు తెలుసని, దాదాపు 3200 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీకి చర్యలు తీసుకుంటే టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఓర్వలేక అడ్డుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల సమస్యలు తెలిసి సొంతింటి కల నెరవేర్చేందుకు తాను అంకితభావంతో ఇంటి పట్టాలు పంపిణీకి సర్వం సిద్ధం చేశానని, కుంటిసాకులు చూపి మాజీ ఎమ్మెల్యే బీసీ కోర్టు ద్వారా స్టే పొంది అడ్డుకున్నారని విమర్శించారు. న్యాయపరంగానే పోరాడి పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేస్తామని, అధైర్యపడొద్దని ఎమ్మెల్యే కాటసాని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల ఉప సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు గుండం సూర్య ప్రకాష్‌రెడ్డి, పోచా శీలారెడ్డి, గుండం శేషిరెడ్డి, అవుకు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, మైనర్ ఇరిగేషన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా, అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ, నాయకులు చల్లా విజ్ఞేశ్వరరెడ్డి, బీంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అత్తార్‌జాహెద్ హుస్సేన్, విజయ్‌గౌడ్, శ్రీనివాసనాయక్, మాబు సా, ఎవరెస్టు బాబు, మహబూబ్‌వలి, కిశోర్, నీలిశ్రీనివాసులు, జనార్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు తీరును అర్థమయ్యేలా వివరించండి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును ప్రజలకు అర్థమయ్యేలా సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, నాయకులు వివరించాలని నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ పరిశీలకులు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులతో 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డితోపాటు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కార్యక్రమం తీరును వివరించారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు మసుకోవాల్సిన తీరును సూచించారు. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ, మన ప్రభుత్వ పాలన వ్యత్యాసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన విషయాన్ని వివరించాలన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు అందుతున్న సేవలను వివరించాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల ప్రయోజనాలు, నాణ్యమైన విత్తనాలు అందుతున్న తీరు, వైద్య సేవలను విశదీకరించాలని సూచించారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన చూసి ఇటీవల వైజాగ్‌లో నిర్వహించిన పారిశ్రామిక సమ్మిట్‌లో ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పారిశ్రామిక దిగ్గజాలు మన రాష్ట్రంలో రూ.13.50 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన తీరును ఇతర రాష్ట్రాల్లోను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేని టీడీపీ, పచ్చమీడియా విషం కక్కుతుందని, ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈసందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా, అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ, కోవెలకుంట్ల ఉపసర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు గుండం సూర్య ప్రకాష్‌రెడ్డి, పోచా శీలారెడ్డి, గుండం శేషిరెడ్డి, అవుకు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, నాయకులు చల్లా విజ్ఞేశ్వరరెడ్డి, బీంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అత్తార్‌జాహెద్ హుస్సేన్, విజయ్‌గౌడ్, శ్రీనివాసనాయక్, మాబుసా, ఎవరెస్టుబాబు, మహబూబ్‌వలి, కిశోర్, నీలిశ్రీనివాసులు, జనార్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సచివాలయ బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



సిలువను మోస్తున్న దృశ్యం

బనగానపల్లెరూరల్: మండల కేంద్రం బనగానపల్లెతోపాటు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని సీఎస్‌ఐ టౌన్ చర్చిలో రెవరెండ్ ఆల్‌బర్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధన నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. మదర్‌థెరిస్సా చర్చిలో ఫాదర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. ఫాదర్ రమేష్‌బాబుతో పాటు క్రైస్తవ సోదరులు సిలువను మోస్తూ గీతాలు ఆలపిస్తూ ర్యాలీగా పెట్రోల్‌బంకు, పాతబస్టాండ్, తెలుగుపేట మీదుగా రవ్వల కొండ పై ఉన్న కలువరి సిలువ కొండ వద్దకు వెళ్లారు.

కోవెలకుంట్ల: సకల మానవుల పాప పరిహారార్థ ఏసుక్రీస్తు ప్రాణమిచ్చిన ప్రభువు అని ఆయా చర్చిల ఫాదర్లు లూర్దు, ప్రకాష్, సామెల్ వినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గంలో క్రైస్తవులు శుభ శుక్రవార వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పెద్దలు విజయ్, జయరాజు, మైకేల్, రవి, ఓబులేసు, రఘు, లలిత, నవీన్, బుచ్చన్న, కరుణాకర్, సాల్మన్, సతీష్ సైమన్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: మండల కేంద్రం బేతంచెర్లతోపాటు గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సెంట్ ఆన్స్ స్కూల్ దగ్గర నుంచి ప్రత్యేక ప్రార్థనల అనంతరం శిలువను మోసుకుంటా ఆర్‌సీయం చర్చివరకు ఊరేగింపు నిర్వహించారు. క్రైస్తవులు మంచితనంతో ఇతరులకు ప్రయోజనం చేకుర్చాలని బేతంచెర్ల ఆర్‌సీయం చర్చి ఫాదర్లు కిరణ్, రాజశేఖర్ సూచించారు.



ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట



ప్రజా ప్రతినిధులు, లారీ ఓనర్స్ సమస్యలపై చర్చిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

బేతంచెర్ల: ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తూ, ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం మంత్రిని పట్టణ, వివిధ గ్రామాల నాయకులు కలిశారు. గోరుమానుకొండ సమీపాన జరుగుతున్న బీసీ బాలికల రెసిడెన్సియల్ స్కూలు, కళాశాల, ప్రభుత్వ ఐటీఐ కళాశాల, ఎంఎస్‌ఎమ్ టూల్ డిజైనింగ్ ఇనిస్టిట్యూట్ నిర్మాణ పనులుపై సర్పంచ్‌లు, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డితో చర్చించారు. అలాగే బేతంచెర్ల లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లారీల పార్కింగ్ స్థలం, మున్సిపాలిటీ గేట్ వసూలు, జీపీఎస్ సమస్యలను మంత్రికి విన్నవించగా పరిష్కార చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. నంద్యాల సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ గిడ్డంగుల్లో పనులు కల్పించినందుకు మంత్రితోపాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవికిశోర్ రెడ్డికి హమాలీలోడింగ్ కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ, రమణ, సురేష్, పరమేష్, శివ లింగన్న కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు మూర్తుజావలీ పరామర్శించిన మంత్రి

పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు మూర్తుజావలీ అనారోగ్యం నుంచి కోలుకున్నాడు. ఈ మేరకు మంత్రి బుగ్గనతోపాటు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బాబుల్ రెడ్డి, ఖాజా, గూని నాగరాజు, మండల ఖాజీ నూర్ అహ్మద్ తదితరులు మూర్తుజావలీ ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, సుబ్బారెడ్డి, మద్దిలేటి, బీరవోలు నాగేశ్వర్‌రెడ్డి,నగర పంచాయతీ వైస్ చైర్మన్‌నాగ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

బేతంచెర్ల: ప్రబోధ సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. క్యాలెండర్‌లో పొందపరిచిన అంశాలను సమితి సభ్యుడు కొండా రెడ్డి మంత్రికి వివరించారు. కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ధర్మవరం కమిటీ అధ్యక్షుడు రామాంజినేయులు, సభ్యుడు మద్దిలేటి పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం .. భవిష్యత్తు

- కార్యక్రమాన్ని ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి



జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కోనా మురళీధర్‌రెడ్డి

డోన్: ఏ రాజకీయ పార్టీ చేపట్టని ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం 'జగనన్నే మా భవిష్యత్తు.. జగనన్నే మా నమ్మకం' అని డోన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మంత్రి బుగ్గన స్వగృహంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జగనన్నే మా నమ్మకం అనే నినాదం ప్రజల నుండే వచ్చిందనే విషయాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గుర్తించారన్నారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి సగర్వంగా ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రతి ఇంటి తలుపునకు ఇంటి యజమాని అనుమతితో స్టిక్కర్లను అతికించాలన్నారు. రెండు వారాల పాటు జరిగే ఈ పీపుల్స్ సర్వే ద్వారా ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించాలన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్తు పీపుల్స్ సర్వేలో భాగంగా డోన్ పట్టణంలో సచివాలయ గృహసారథులు 30వ వార్డులో సర్వే ప్రారంభించారు. పార్టీ పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా చేపట్టారు. రాష్ట్రంలో ప్రస్తుతం పేదలకు, ధనికులకు మధ్య యుద్ధం జరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాల్సినవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుసేన్, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, మేకల విమల, నాయకులు వడ్డె రంగస్వామి, కుమ్మరి రాజు, మేకల రాజు, శ్రీధర్, కాలేషా, డీలర్ కృష్ణ, ఎద్దుపెంట వెంకటేశ్వర్లు, దస్తగిరి, మల్లికార్జునగౌడ్, సుధాకర్, ఎల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా 'జగనన్నే మా భవిష్యత్తు'

కోవెలకుంట్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం కోవెలకుంట్ల మండలంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటిని సందర్శించారు. ఐదు ప్రశ్నలతో వివరాలు సేకరించి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తొలిరోజు నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, బాలమద్దిలేటి, నాయకులు భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసనాయక్, శంకరయ్య, భాస్కర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమ ప్రాముఖ్యతను వివరిస్తున్న కన్వీనర్లు, గృహ సారథులు

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత





లబ్ధిదారులకు బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

- కుల మతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు
- ప్రజల ఆశీస్సులే జగనన్న బలం
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని

సంజామల(కోవెలకుంట్ల): ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమానంగా ప్రాధాన్యతనిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం సంజామల మండలం ముదిగేడు గ్రామంలో 'గడప గడపకు మనప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి పోచాశీలారెడ్డి, అదనపు రాష్ట్రకార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కాచన రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి తదితరులతో కలిసి గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ముందుగా రూ. 35 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరించారు. అర్హత ఉండి కూడా ఇంకా పథకాలు ఏవైనా రావాల్సి ఉందా అని అక్కాచెల్లమ్మలను అడిగి తెలుసుకున్నారు. 290 కుటుంబాలను సందర్శించి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో ముదిగేడు, ఎగ్గోని గ్రామాల సర్పంచ్‌లు కాచన అరుణమ్మ, అసద్ అలీఖాన్, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శివరామిరెడ్డి, ఎంపీడీఓ విజయ్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి, ఉపాధిపథక ఏపీఓ ప్రకాష్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంత, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కుల,మతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేస్తోందని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. ముదిగేడు గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్ట, నష్టాలు తెలుసుకుని అధికారంలోకి రాగానే అర్హతే ప్రామాణికంగా నవరత్న పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చారని గుర్తు చేశారు. ఇచ్చినవాటితోపాటు ఇవ్వని హామీలెన్నింటినో అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. గ్రామస్థాయిలోనూ పరిపాలనను వికేంద్రీకరణ చేస్తూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో ప్రజల ముంగిటకే పథకాలు తీసుకొచ్చారని వివరించారు. వైఎస్సార్ ఆసరా, అమ్మఒడి, సున్నా వడ్డీ, చేయూత, తదితర సంక్షేమ పథకాలతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలు జగనన్నకు కొండంత బలం అన్నారు.

జగనన్నే మా భవిష్యత్ ప్రారంభం



లబ్ధిదారుడికి బుక్‌లెట్‌అందిస్తున్న గుర్విరెడ్డి

కొలిమిగుండ్ల: నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన వాటి గురించి ప్రజలకు వివరించేందుకు చేపట్టిన జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. చింతలాయిపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి తీరును ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి వారి అనుమతితో స్టిక్కర్లు అతికించారు. ప్రభుత్వం అందించే పథకాలు సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అని ఆరాతీశారు. బందార్లపల్లె, కొలిమిగుండ్ల,నందిపాడు తదితర గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నందిపాడు, చింతలాయిపల్లె సర్పంచ్‌లు గుర్విరెడ్డి, లక్ష్మినారాయణ, నాయకులు అంబటి చంద్రశేఖర్‌రెడ్డి,పేరం సూర్యనారాయణరెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య,ఎంకె నాయుడు, నాగేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామ పంచాయితీలో శనివారం సాయంత్రం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరై మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తారని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మైక్ సెట్ అందజేత

బేతంచెర్ల: హనుమాన్ నగర్ జెడ్పీ హైస్కూలుకు రోటరీ క్లబ్ సహకారంతో మైక్ సెట్, స్పీకర్లు అందజేశారు. ఆర్‌ఎస్ రంగాపురం విద్యుత్ సబ్ స్టేషన్‌కు కుర్చీలను క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జశ్వంత్ రెడ్డి, సునీల్ కుమార్ ఇచ్చారు.